**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు:

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## జీడిమెట్లలో విషాద ఘటన

### పిల్లలను నరికి ఆత్మహత్యచేసుకున్న తల్లి

**హైదరాబాద్,ఏప్రిల్17:** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజుల రామారం ప్రాంతంలో ఓ హృదయ విదారక ఘటన చోటు–చేసుకుంది. కుటుంబ కలహాలతో మానసికంగా చితికిపోయిన ఓ తల్లి, తన ఇద్దరు చిన్నారులను వేట కొడవలితో నరికి, అనంతరం బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ దారుణ ఘటన మృతిచెందిన తల్లి తేజస్విని రెడ్డిగా, ఆమె కుమారులు హర్షిత్ రెడ్డి (7), ఆశిష్ రెడ్డి (5) గా పోలీసులు వెల్లడించారు. తేజస్విని తన చిన్న కొడుకు ఆశిష్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు, పోలీసులు రామ్రాజ్ అసుపత్రికి తరలించారు. అయితే మార్గ మధ్యలోనే ఆశిష్ మృతి చెందాడు. అయితే.. హర్షిత్ రెడ్డి ఘటన స్థలంలోనే మృతి చెందాడు. తేజస్విని రెడ్డి, ఈ ఘటనకు ముందు ఆరుపేజీల సూసైడ్ నోట్ రాసి ఉంచింది. సూసైడ్ నోట్ లో ఆమె తన మనోవేదనను, కుటుంబపరమైన ఒత్తిడులను వివరించినట్టుసమాచారం.


సంపుటి : 1 | సంచిక : 258 | శుక్రవారం 18-04-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


# రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి

**- మెట్రో విస్తరణకు రూ.11,693 కోట్లు రుణమివ్వండి - జైకా ప్రతినిధులతో సిఎం రేవంత్ భేటీ**



**హైదరాబాద్,ఏప్రిల్17:** రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ జైకా ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు– ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది.

పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు–. రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రో తో పాటు– మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరియు కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు–, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## రెండోరోజూ వక్ఫ్ చట్టంపై కొనసాగిన విచారణ

**చట్టసవరణకు ముందు అనేక చర్చలు జరిగాయి**

**పూర్తి వివరాలు అందించేందుకు వారం సమయం కోరిన ప్రభుత్వం**




**న్యూఢిల్లీ,ఏప్రిల్17:** పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనాయి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు–,లక్షల సంఖ్యలో అభ్యర్థనలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులు గానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరారు. అలాగే తన వాదనలతో పాటు– డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజెన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్ధమైనవిగా పరిగణించకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు– ఆయన స్పష్టం చేశారు. దీంతో కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది.

## రాష్ట్రపతిని సుప్రీం ఎలా ఆదేశిస్తుంది

**రాజ్యాంగాధిపతినే నిర్దేశిస్తారా**

**గవర్నర్ల తీర్పుపై ఉపరాష్ట్రపతి ఆగ్రహం**



**న్యూఢిల్లీ,ఏప్రిల్17:** గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం తీసుకోవడానికి గడువును నిర్ణయించిన సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పును ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ విమర్శించారు. అలాంటి ఆదేశం దేశ అత్యున్నత కార్యాలయం రాజ్యాంగ పాత్రను దెబ్బతీస్తుందని అన్నారు. న్యాయస్థానాలు రాష్ట్రపతికి ఆదేశాలు ఇచ్చే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ఆర్టికల్ 145(3) కింద చట్టాన్ని అర్థం చేసుకునే అధికారాన్ని న్యాయ వ్యవస్థకు ఇస్తుందని, కానీ కోర్టులు రాష్ట్రపతికి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇవ్వలేదని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రకారం మీకు ఉన్న ఏకైక హక్కు ఆర్టికల్ 145(3) కింద రాజ్యాంగాన్ని అర్థం చేసుకోవడం. అక్కడ ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది న్యాయమూర్తులు ఉండాలని ఉపాధ్యక్షుడు అన్నారు. కాగా.. రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట –టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

## కాంగ్రెస్ నేతలను బిజెపి భయపడుతోంది

**- అందుకే కాంగ్రెస్ అగ్రనేతలపై కేసులు**

**- 2029లో బిజెపికి నూకలు చెల్లినట్లే - డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క**



**హైదరాబాద్,ఏప్రిల్17:** కాంగ్రెస్ నేతలను చూసి బిజెపి భయపడుతోందని.. అందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ అగ్ర నేతలు రాహుల్, సోనియా గాంధీలపై ఈడీ నమోదు చేసిన చార్జ్‌షీట్ కు నిరసనగా హైదరాబాద్ లోని ఈడీ ఆఫీసు ముందు చేపట్టిన ధర్నాలో డిప్యూటీ సిఎం పాల్గొని మాట్లాడారు. సోనియా, రాహుల్ కేసులకు భయపడరని చెప్పారు. బ్రిటిష్ వారికే ఆ కుటుంబం భయపడలేదని.. మోడీకి రాహుల్ గాంధీ భయపడతారా..? అని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన వారి రక్తం రాహుల్ గాంధీలో పారుతుందన్నారు. కేసులు పెడతా.. జైల్లో పెడతా అంటే స్వాతంత్య్ర ఉద్యమంలో నెహ్రూ తలొగ్గలేదని చెప్పారు. కుట్రలో భాగంగానే రాహుల్, సోనియా గాంధీలపై కేసు పెట్టారన్నారు. సంస్థను కాపాడేందుకు ప్రయత్నిస్తే కేసులు పెట్టి విచారణకు పిలుస్తారా అని ప్రశ్నించారు. కేంద్రం తీరును ప్రతి ఒక్కరూ ఎండగట్టాలన్నారు. తప్పుడు కేసులు పెట్టే వ్యవస్థ మారాలన్నారు. కార్పొరేట్ సంస్థలపై బీజేపీ ఆధారపడుతోందని భట్టి ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి రాహుల్ గాంధీని రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఎమ్మెల్సీ అద్దంఇక దయాకర్ విమర్శించారు. బ్రిటిష్ వలస పాలకులకే వెనకడుగు వేయని కాంగ్రెస్ నాయకులు, మోడీకి భయపడతారని భావించడం బీజేపీ నేతల అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. తమ నేతలపై కుట్రలు పన్నుతున్న మోడీ, అమిత్ షాలపై ఆయన పెద్ద కేడీలు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను ఈడీ ఛార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తూ టీ–పీసీసీ నేతృత్వంలో హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో పోరాడిన కుటుంబాన్ని ఈ రోజు కక్షపూరితంగా టార్గెట్ చేయడాన్ని అడ్డగొట్టాలని, ప్రజలు దీనిపై స్పందించాలని దయాకర్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు సొంత ఇల్లు లేకపోయినా, దేశాన్ని త్యాగాలు చేస్తూ సేవ చేస్తున్నారు. అలాంటి వారి పై కుట్రలు చేస్తే, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ వాదులు ఒక్కటవుతారని హెచ్చరించారు. 2029లో బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో నుంచి గద్దె దించి తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీపై జరుగుతున్న కుట్ర దేశ ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని రాజకీయంగా తొలగించాలన్న కుట్ర అని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ విద్వేషాలను వ్యాపింపజేస్తుంటే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రేమను పంచుతున్నాడని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని, అక్రమాలపై ప్రశ్నించే వారిని ఈడీ, ఐటీ– దాడులతో బెదిరించేందుకు ప్రయత్నిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే సరైన గుణపాఠం చెబుతారని దయాకర్ హెచ్చరించారు.

## ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

**ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్ధం ఉన్నారు**

**సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి**

**మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్**




**హైదరాబాద్,ఏప్రిల్17:** తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌ను కూల్చే ఆలోచన తమకు లేదని.. అవసరమైతే ప్రజలే కూలుస్తారని,మాజీ మంత్రి కేటీ–ఆర్. అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్ ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉండాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ– లేకుండా గ్రామాల్లోకి రావాలి..అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు.

## ఆక్రమిత కాశ్మీర్ నుంచి ఖాళీ చేయండి

**పాక్‌కు అల్టిమేటం ఇచ్చిన భారత్**

**న్యూఢిల్లీ,ఏప్రిల్17:** కశ్మీర్ గురించి పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం గట్టిగా జవాబు ఇచ్చింది. చట్టవిరుద్ధంగా ఆక్రమించిన కాశీ÷–మర్ భూభాగాన్ని ఖాళీ చేయడమే కశ్మీర్ తో దాయాదికి ఉన్న సంబంధమని స్పష్టం చేసింది. ముందుగా ఆక్రమిత కాశ్మీర్‌ను కాళీ చేయాలని డిమాండ్ చేసింది. విదేశీ భూభాగం జీవనాడి ఎలా అవుతుందని, కశ్మీర్ భారత భూభాగం, అంతర్భాగమని తేల్చిచెప్పింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడారు పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ మాట్లాడుతూ.. కశ్మీర్ విషయంలో మా వైఖరి సరైనది. ఆ ప్రాంతం మా జీవనాడి. దానిని మేం మర్చిపోలేమని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలోనే భారత్ స్పందన వచ్చింది. ఈ అంశంలో మనదేశం ఎప్పటికప్పుడు తన వైఖరిని బలంగా వినిస్తోంది. కఆక్రమిత కాశ్మీర్ నుంచి పాక్ వెళ్లిపోవడమే ఇప్పుడున్న ప్రధాన డిమాండ్ అన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పొరుగుదేశం అక్కడ ఉగ్రవాద శిక్షణ శిబిరాలు నడిపిస్తోందని ఆరోపించారు. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు. అందుకే ఆ ప్రాంతంలో ఉగ్రవాద వ్యాపారాన్ని సాగిస్తోందన్నారు. ఇటీవల ఐరాస వేదికగా భారత్ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితిలో శాంతి పరిరక్షణ సంస్కరణలపై జరుగుతున్న చర్చల్లో జమ్మూకశ్మీర్‌పై అనవసర ప్రస్తావన తీసుకొచ్చిన దాయాదికి న్యూఢిల్లీ గట్టిగా చురకలంటించింది. భారత కేంద్రపాలిత ప్రాంతమైన కశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధి మరోసారి అనవసర వ్యాఖ్యలు చేశారు. ఇలా పదేపదే ఈ అంశాన్ని లేవనెత్తడం వల్ల వారు చేసే చట్టవిరుద్ధ వాదనలు నిజమైపోవు. ఇలాంటి ప్రయత్నాలతో వారు ప్రోత్సహిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని సమర్థించుకోలేరు.

## కెటిఆర్‌కు మతి భ్రమించింది

**అందుకే చిల్లర మాటలు మాట్లాతున్నాడు**

**నోరు అదుపులో పెట్టుకోకుంటే శాస్తి తప్పదు**

**కెటిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య**

**హైదరాబాద్,ఏప్రిల్17:** ప్రజా ప్రభుత్వం పైన కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని ప్రభుత్వ విప్ బీర అయిలయ్య విమర్శలు గుప్పిస్తున్నారు. అధికారం పోయిందన్న అక్కసుతో ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడని, కేటీఆర్ వెకిలి చేష్టలతో మాట్లాడుతున్నాడని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో..లేకుంటే నాలుక కోస్తామని, అవినీతి డబ్బుతో పెట్టిన పింకీ మీడియా తో ప్రభుత్వాన్ని బదనాం చేయాలని చేస్తున్నాడని మండిపడ్డారు. చిల్లర మల్లర రాజకీయాల్లో చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో తిరగనివ్వరని, పేదలకు సన్నబియ్యం ఇస్తు పేదోడి బువ్వ పెడుతుంటే ఓర్వలేక ప్రభుత్వాన్ని పడగొడతామని నీచాతి నీచంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రభుత్వం గురించి, ముఖ్యమంత్రి గురించి మరోసారి మాట్లాడితే గ్రామాల్లో ప్రజలు రాళ్లతో కొడతారు..జాగ్రత్త అని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చుతామని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడని, రియల్టర్లు, బ్రోకర్లు, భూ స్కాం లు చేసిన వారు చందాలు ఇస్తున్నరని సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నాడన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనమని చందాలు ఇస్తున్నారని మాట్లాడుతున్నాడని, మీ లాగా సంతలో పశువుల్లా మా ఎమ్మెల్యేలు అమ్ముడుపోరు.. ప్రజలు ఎన్నుకున్న నిఖార్సైన ఎమ్మెల్యేలు అని ఆయన వ్యాఖ్యానించారు. మా ఎమ్మెల్యేలు ఎవరూ అమ్ముడు పోవడానికి సిద్ధంగా లేరని, నీ నాయకత్వం నచ్చకనే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మా పార్టీకి వచ్చారన్నారు. ధరణితో భూములను కొల్లగొట్టి ఆ డబ్బుతో ఎమ్మెల్యేలను కొనాలని కేటీఆర్ చూస్తున్నాడి ఆయన మండిపడ్డారు. కేటీఆర్..నీ అయ్య జేజమ్మ దిగివచ్చినా పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుంది...రాసి పెట్టుకో అని, అసెంబ్లీ ఎన్నికల్లో బొంద పెట్టారు.

# మానుకోట కాంగ్రెస్‌లో మళ్ళి వర్గపోరు

**సోనియా ,రాహుల్ ఇడి కేసుల నిరసన గళం లో తలోదారి**

**జిల్లా అధ్యక్షుడు , అయన వర్గం ఓ చోట , ఎంపీ బలరాం నాయక్ వర్గం మరో చోట**

**స్థానిక సంస్థల ఎన్నికల వేలఇలా అయితే ఎలా**



**తొవ్వ ,మహబూబాబాద్ఏ,ప్రిల్ 18:** స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళా జిల్లా కాంగ్రెస్ పార్టీలో మళ్ళి వర్గపోరు ఆసన్నమైంది ఎమ్మెల్యే మురళి నాయక్ , కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డి ఒక వర్గం గా ఎంపీ బలరాం నాయక్ ఓ వర్గం గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు గురువారం, కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ , సోనియా గాంధీ పై ఈడీ కేసులు నమోదైన వేళా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు , ఎమ్మెల్యే ,వారి వర్గం నాయకుల తో కలిసి స్థానిక మథర్ థెరిసా విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు , ఇదేక్రమంలో మాజీ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎంపీ బలరాం నాయక్ వర్గం నాయకులూ ఘణపురం ,అంజయ్య ,హరుణ్,ప్రసాద్ ఇతర నేతలతో ఫారెస్ట్ గెస్ట్ హౌస్ వద్ద వేరుగా నిరసన తెలిపారు ,ప్రతి కార్యక్రమంలో ఇలాగె గత కొంతకాలంగా సాగుతుందని ఎమ్మెల్యే ఎన్నికల ముందు అందరూ కలిసి పార్టీ విజయం చేకూర్చిన ఎంపీ ఎన్నికల నుంచి కొంత మార్పు వచ్చిందని ఆతరవాత అడపాతడప వర్గపోరు రచ్చకెక్కుతున్న వేళా నాయకుల మధ్య అంతర్యుద్ధం అలాగే కొనసాగుతుందని మహబూబాబాద్ నియోజకవర్గంలో అధికార పార్టీ కార్యక్రమంలో ఎంపీ బలరాం ఎమ్మెల్యే మురళి , ఒకే వేదిక పంచుకోవడం చాల అరుదు, గా ఉంటుందని పార్లమెంట్ నియోజకవర్గ స్థానమైన మహబూబుబాబాద్ లో ఉండకుండా ఎక్కువగా ఎంపీ డోర్నకల్ ఇతర నియోజకవర్గాలోనే కార్యక్రమాలు పూర్తిచేస్తున్నారు ప్రోటోకాల్ ప్రకారం పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రాల్లో ఎక్కడ అయన కార్యక్రమాల్లో రావడం లేదని అయనను అధికారులు పిలవడం లేదా లేక స్థానిక నేతలు గుర్తించడం లో వెనుకంజలో వున్నారా .. ఆయన వర్గం నేతలు మా నేతను గుర్తించడం లేదంటూ బహిరంగ విమర్శలు చేస్తున్నారు . ఇది ఇలా ఉంటే అధికారంలో వున్నా కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన హామీలతో ఆపసోపాలు పడుతూ స్థానిక ఎన్నికలను వాయిదా వేస్తున్న క్రమంలో మానుకోట వర్గపోరు తో నేతలు తలోదారిన వెళితే స్థానిక సంస్థల ఎన్నికలో పరువు దక్కేనా ..?అంటూ గ్రామాల్లో సర్పంచ్ గా ఎంపిటిసి గా పోటీచేయాలనుకునే నేతలు ఏ నాయకులవైపు వెళ్లి ఎవరికీ కంటుగా మరి ఎన్నికలో బొప్పి కట్టించుకోవాలో అర్థం కాకా ఎటువైపు వెళ్ళాలో తెలియాక సందిగ్ధంలో ఉన్నారు .ఇక ఇలా అయితే పార్టీ స్థానిక ఎన్నికల గెలుపు కష్టమే అని బహిరంగంగానే కార్యకర్తలు నాయకులూ బహిర్గత పరుస్తున్నారు ,

## సోనియా రాహుల్‌పై ఈడీ కేసులు అప్రజాస్వామికం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన గళం**

**తొవ్వ ,మహబూబాబాద్ ,ఏప్రిల్ 17**



సోనియా ,రాహుల్ గాంధీ పై అక్రమంగా పెట్టిన ఈడీ కేసులు వెంటనే ఎత్తివేయాలని అప్రజాస్వామికంగా చర్యలకు పాల్పడుతున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ ఘటనకు తగిన మూల్యం చెల్లించుకుంటుందని మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి అన్నారు . గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు సోనియా ,రాహుల్ గాంధీ కి మద్దతుగా స్థానిక మథర్ థెరిసా విగ్రహం ఎదుట నిరసన గళం వినిపించారు , ఈ సందర్భంగావారు మాట్లాడుతూ సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, పేర్లను నేషనల్ ఎరాల్డ్ కేసులో ఈడి చార్జ్ షీట్ దాఖలకు బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రతికార రాజకీయ వైఖరిఅని ఎన్నో సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు గొంతుకగా పేద ప్రజల ప్రక్షాళన నిలిచిందన్నారు . బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని అణచి వెయ్యాలని ఎదురుచూస్తుందని.ఇలాంటి కేసులు ఎన్నిపెట్టిన కాంగ్రెస్ మహావృక్షం కదిలించలేరన్నారు . కాంగ్రెస్ కార్యకర్తలు నేతలు భవిష్యత్తులో చూస్తూ ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులూ దేవరం ప్రకాష్ రెడ్డి , ఎడ్ల రమేష్ పోతురాజు శంతన్ రామరాజు బోనగిరి గిరిధర్ , వెంకటేశ్వర్లు ,మహిళా నేతలు సత్య మనోరమ తదితరులు పాల్గొన్నారు .

## సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ కేసులు సిగ్గుచేటు

**దేశం అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ తో సాధ్యపడింది**

**“ఘణపురం” ఆధ్వర్యంలో నిరసన గళం**




**తొవ్వ ,మహబూబాబాద్ ,ఏప్రిల్ 17:**

దేశం అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ తో సాధ్యపడిందని అటువంటి కాంగ్రెస్ పార్టీ గాంధీ కుటుంభ సభ్యులు సోనియా, రాహుల్ గాంధీ పై ఈడీ కేసులు పెట్టడంకేంద్రంలోని భాజపా పార్టీ సిగ్గుమాలిన చర్య అని కాంగ్రెస్ పార్టీ మాజీ అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య అన్నారు గురువారం సోనియా, రాహుల్ గాంధీ పై ఈడీ కేసులకు నిరసనగా “ఘణపురం” ఆధ్వర్యం లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్టేషన్ రోడ్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ,రాహుల్ గాంధీని చార్జి షీట్ పెట్టొద్దని బిజెపి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని ఎవరు ఏం చేయలేరని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. బిజెపి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని . బిజెపి పార్టీ భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులూ హరూన్ , జిల్లా కాంగ్రెస్ గిరిజన నాయకులూ ప్రసాద్ , ఇతర నేతలు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు .

## ఉత్తమ రైటర్‌గా భూక్య శ్రీనివాస్

**-జిల్లా ఎస్పీ చేతులమీదుగా ప్రశంస పత్రం**



**తొవ్వ, గార్ల ఏప్రిల్17**

గార్ల పోలీస్ స్టేషన్లో రైటర్ గా తన బాధ్యతలను చాకచక్యంగా నిర్వర్తించి ఉత్తమ రైటర్ గా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేకన్ చేతుల మీదుగా భూక్య శ్రీనివాస్ ప్రశంస పత్రాన్ని పొందారు. వృత్తి పట్ల తనకున్న ప్రేమను మండల పోలీస్ అధికారి రియాజ్ పాషా స్టేషన్ సిబ్బంది మండల నాయకులు ప్రముఖులు అభినందించారు ఇలానే వృత్తిపై ప్రేమతో భవిష్యత్తులో మరెన్నో పథకాలను ప్రశంసలను పొందాలని కోరారు.

# పోషణ పక్వాడ కార్యక్రమం

**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి : ఏప్రిల్ 17**



యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో సెక్టర్లో సెక్టార్ యొక్క పోషణ పక్వాడ కార్యక్రమం అనేటువంటిది రామన్నపేట అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ సి డి పి ఓ సమీరా బేగం, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కచ్చితంగా ప్రతి ఒక్కరు కూడా గర్భిణీ స్త్రీ నాలుగు ఏ ఎం సి చెకప్ లు కచ్చితంగా చేయించుకోవాలని ఐరన్ కాల్షియం టాబ్లెట్లు కచ్చితంగా ఉపయోగించాలని సూచించడం జరిగింది. పోసిన పక్వాడా కార్యక్రమంలో అంగన్వాడి ప్రేమలత మాట్లాడుతూ ఐరన్ కంటెంట్ ఉన్నటువంటి ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి బిడ్డ యొక్క వెయ్యి రోజులు ప్రతి బిడ్డ యొక్క ఆరోగ్యానికి అభివృద్ధికి పునాది లాగా వర్తిస్తుంది అని సూచించడం జరిగింది ప్రతి బిడ్డకి ఆరు నెలలు దాటగానే అన్నప్రాసన అనేటువంటి కార్యక్రమం నిర్వహించాలని కచ్చితంగా బాలామృతం తినిపించాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యంగా బాలామృతం యొక్క ఉపయోగం వివరించడం అనేటువంటిదే జరిగింది ఈ కార్యక్రమంలో లేడి దళిత అంగన్వాడీ టీచర్ ప్రవీణ సువర్ణ పుష్పలత లలిత కవిత రేణుక పాల్గొన్నారు.

## న్యాయవాదిపై దాడి చేసిన

## దుండగులను కఠినంగా శిక్షించాలి

**మామిడి వెంకట్ రెడ్డిఐలు జిల్లా అధ్యక్షులు డిమాండ్**

**యాదాద్రి జిల్లా ::రామన్నపేట: తోవ్వ ప్రతినిధిబీబీ ఏప్రిల్ 17**



సూర్యపేట లో బుధవారం అడ్వకేట్ ఎం కిషోర్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మామిడి వెంకట్ రెడ్డి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది కేమ రామదాసులు డిమాండ్ చేశారు. రామన్నపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతు న్నాయని దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వం వెంటనే న్యాయవాద రక్షణ చట్టాన్ని తీసుకొని రావాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ దాడికి నిరసనగా సూర్యాపేట బార్ అసోసియేషన్, విధుల బహిష్కరణ మరియు వారు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని వారు అన్నారు. న్యాయవాదులందరూ ఐక్యతగా ఉండి న్యాయవాద రక్షణ చట్టాన్ని సాధించుకోవాలని వారు అన్నారు. ఈ సమావేశంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, గడ్డం నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన వడ్లు మార్కెట్కు తీసుకురావాలి

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిండిగల సత్తయ్య**



**యాదాద్రి జిల్లాబీరామన్నపేట: తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 17**

రైతులు మార్కెట్కు నాణ్యతతో కూడిన వడ్లు తీసుకురావాలని వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిండిగల సత్తయ్య పేర్కొన్నారు. గురు వారం నాడు మండలంలోని బాచుప్పల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి ఆదేశానుసారం వడ్ల కొనుగోలు కేంద్రాన్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టిందని వివరించారు. రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి రాములు, జినుకల నారాయణ, బాచుప్పల మాధవి, దోమల నరసింహ, ముక్కామల స్వామి, ఆవుల మల్లయ్య, బాచుప్పల లక్ష్మమ్మ, బొబ్బల నాగేష్, జంగిలి యాదయ్య, సందెన బోయిన మైసయ్య తదితరులు ఉన్నారు

## పద్మశాలి సామల వీరభద్రం కుటుంబానికి చిలువేరుసమ్మన్న పరామర్శ

**వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి 1 క్వింటా బియ్యం అందచేత**



**తొవ్వ ,కేసముద్రం, ఏప్రిల్ 17**

కేసముద్రం మున్సిపాలిటీ స్టేషన్ కు చెందిన సామల వీరభద్రం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి 1 క్వింటా బియ్యాన్ని అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు వీరభద్రం తమ్ముడు సూరయ్య,వీరభద్రం భార్య ఉపేంద్ర, కుమార్తెలు జమున,ఉమా,కళ్యాణి, మమత,సమత లను పరామర్శించి,ఓదార్చి వారికి మా నుండి సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి ఎవరి ఇంటిలోనైనా సరే విషాదం నెలకొన్న,అట్టి విషయాన్ని తనకు తెలిపిన వెంటనే స్పందించి తను అందజేస్తున్న సహాయ సహకారాలు మృతుల కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తున్నాయని పలువురు గ్రామస్తులు చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నరసయ్య, మాజీ వార్డు సభ్యురాలు వనపర్తి లలిత, రాజా నాయక్, వెంకటమ్మ, సౌజన్య,సంగీత, సదానందం,మదన్,ధనమ్మ,ప్రవీణ్,మహేష్,మల్లేష్, పుష్ప,ప్రతిభ,నితిన్, కృష్ణ,రాము తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలో అడ్మిషన్లు తీసుకుని మోసపోకూడదు

**వేముల నాగరాజు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు**


**యాదాద్రి జిల్లాబీ వలిగొండ: తోవ్వ ప్రతినిధి :ఏప్రిల్ 17**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ వలిగొండ శ్రీ చైతన్య కార్పొరేట్ పాఠశాలలో అడ్మిషన్లు తీసుకొని మోసపోవద్దన్నారు గతంలో హడావుడిగా ఎలాంటి పర్మిషన్ లేకుండా అడ్మిషన్ వర్క్ ప్రారంభించినప్పుడు వందలాది సంఖ్యలో విద్యార్థుల అడ్మిషన్లు తీసుకొని పాఠశాల సీజ్ కావడంతో తల్లిదండ్రులు డబ్బులు నష్టపోయిన పరిస్థితి ఉంది అన్నారు మళ్లీ గతం లాగానే పూర్తిస్థాయిలో పర్మిషన్ లేకుండా అక్కడమీక్ ఇయర్ ముందే అడ్మిషన్ వర్క్ ప్రారంభించడం సరైన్నది కాదున్నారు మండల విద్యాధికారి గారు వెంటనే స్పందించి చైతన్య పాఠశాల పైన చర్యలు తీసుకోవాలన్నారు గ్రామాలలో దిగబడి ప్రచారం చేస్తు పేద మధ్యతరగతి తల్లిదండ్రులని ఆకట్టుకునె ప్రయత్నం చేసి డబ్బులు మరోసారి తన్నుకునేందుకు ప్రయాణిస్తున్నారు ఇలాంటి పూర్తి స్థాయిలో పర్మిషన్ లేని పాఠశాలలో మీ పిల్లలను చేర్చి అడ్మిషన్లు వేసి భవిష్యత్ కరాబ్ చేయొద్దు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బుగ్గ ఉదయ్,మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్, సాయి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల ఉజ్వలకు డాక్టరేట్

**యాదాద్రి జిల్లా :రామన్నపేటబీ తొవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 17**



రామన్నపేట పట్టణానికి చెందిన కొప్పుల ఉజ్వల ఇంగ్లీషులో ఇంగ్లీష్ లిటరేచర్ లో పరిశోధన అంశము “ఎక్స్‌ప్లోరింగ్ లింగ్విస్టిక్ ఇంటెలిజెన్స్ మరియు అకడమిక్ ఎక్సలెన్సీ ఆఫ్ ఇంగ్లీష్ యాజ్ సెకండ్ లాంగ్వేజ్ అట్ ది అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్” అనే అంశంపై డాక్టర్ మెలిస్సా హెలెన్ అసోసియేట్. ప్రొఫెసర్ మార్గదర్శకంలో పూర్తి చేసి పరిశోధన పత్రము సమర్పించగా ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిశోధన విభాగం గుర్తించి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పీహెచ్డీ ) నెంబర్ 45703 ప్రకటన విడుదల చేయడం జరిగింది.ఉజ్వల రామన్నపేట పట్టణంలోని విజ్ఞాన వర్ధిని హై స్కూల్ 1999-2000 లో పదవ తరగతి ఆపై పీజీ తో పాటు, ఇప్లు నందు పీజీడీ టీటీఈ మరియు ఎం ఫిల్%శ్రీ% పూర్తి చేసింది.ప్రస్తుతం ప్రభుత్వ గురుకుల డిగ్రీ కళాశాలలో ఘట్కేసర్ నందు ఇంగ్లీష్ లెక్చరర్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ పి హెచ్ డి పూర్తి చేయడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఉజ్వల డాక్టరేట్ పొందిన సందర్భంగా కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయులు,మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## వాల్ రైటింగ్ చేపట్టిన పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు




**వరంగల్ జిల్లా, నర్సంపేట, ఏప్రిల్, 17, తొవ్వ ప్రతినిధి:**

ఈనెల 27న ఎల్కతుర్తి లొ జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నర్సంపేట పట్టణంలోని వాల్ రైటింగ్ ను చేపట్టడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని మున్సిపాలిటీలోని, అన్ని వార్డుల్లో, వాల్ పోస్టర్లు, వాల్ రైటింగ్, ప్రచారం ముమ్మురంగా నిర్వహించి పట్టణం నుండి అత్యధికంగా తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనెయువరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెనుముద్దుల శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండి రమేష్, మండల శ్రీనివాస్, పట్టణ కమిటీ బాధ్యులు అప్పల సుదర్శన్, రావుల సతీష్, రాయరాకుల సారంగపాణి, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాయినివేణు చందు, ఉపాధ్యక్షులు పైసా ప్రవీణ్, ప్రచార కార్యదర్శి బీరం అనంతరెడ్డి, నల్ల రవీందర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సహా పోషకాహారం, దేశ రోషన్ అంగన్వాడి టీచర్ తేజవత్. కవిత భూక్య. శిరీష కుమారుడు సన్నీకి అక్షరాభ్యాసం









**వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం ఏప్రిల్ 17, తొవ్వ ప్రతినిధి:**

ఖానాపురం మండలం మనుబోతుల గడ్డ అంగన్వాడి కేంద్రం 2 లో సహ పోషకాహారం, దేశ రోషన్ అనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తేజావత్ కవిత మాట్లాడుతూ ప్రతి బిడ్డ ఆరోగ్యకరమైన ప్రారంభానికి అర్హులుగా ప్రతి తల్లి సరైన పోషకాహారానికి అర్హులుగా గుర్తింపబడతారు. భారతదేశంలో లక్షలాది మందికి పోషకాహార లోపం నిశ్శబ్దత సంక్షోభంలో ఉంది. ఇది వ్యక్తులకు మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును కూడా ప్రభావితం చేస్తుంది. పరివర్తన యొక్క అవసరాన్ని గుర్తించి ప్రభుత్వం మార్చి 8, 2018 న పోషణ అభియాన్ ను ప్రారంభించడం జరిగింది. ఇది సమగ్ర విధానం ద్వారా మహిళలు గర్భని, బాలింతల పిల్లల తల్లిదండ్రులకు పౌష్టికాహారం గురించి వివరించడం జరిగింది. వెయ్యి రోజుల ప్రాముఖ్యత పిల్లల భవిష్యత్తుకు, పిల్లల పోషణ లోపానికి గురికాకుండా చూసుకోవాలని ఆరోగ్యకరమైన జీవన శైలితో పిల్లలను చూడాలని పోషణ అభియాన్ ప్రోగ్రామ్ ను విజయవంతం చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, ఆయా తేజావత్. జ్యోతి, ఉపాధ్యాయులు వాగ్య, వీరన్న, అశోక్, వెంకట్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ పార్టీ ముస్లిం సమాజాన్ని రెచ్చగొడుతుంది

**తొవ్వ ,మహబూబాబాద్ ,ఏప్రిల్ 17:**
భారతీయ జనతా పార్టీ మానుకోట జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు అధ్యక్షతన పత్రికా విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మానుకోట మాజీ ఎంపీ .బిజెపి రాష్ట్ర నాయకులు ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు సవరణ చట్టం మీద కాంగ్రెస్ పార్టీ ముస్లిం సమాజాన్ని రెచ్చగొడుతుందని కొంతమంది ముస్లిం ఆక్రమణదారులు వక్ఫ్ భూములు ఆస్తులు అనుభవిస్తున్నారని వారి చర్యలను అడ్డుకునేందుకు జాయింట్ పార్లమెంట్ కమిటీ ద్వారా వక్ఫ్ బోర్డు సవరణ చేయడం జరిగిందని, సుమారు ఈ కమిటీ 97 వెయ్యిల వినతులు స్వీకరించారని . 1954లో ఏర్పడిన వక్స్ బోర్డు బిల్లు కాంగ్రెస్ పార్టీ హయాంలో మూడుసార్లు 1945.1995.2013 సవరించారని కానీ ఇప్పుడు భారత రాజ్యాంగాన్ని అనుసరించి వక్ఫ్ రోడ్డు చట్టాన్ని సవరణ చేస్తే ఏకంగా దేశంలో వక్ఫ్ బోర్డు రద్దు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తుందనీ చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు, మానుకోట టౌన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 27న చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరండి

**-మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**



**తోవ్వ, బయ్యారం,ఏప్రిల్ 17.**
బయ్యారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతు తమ అభిమాన నాయకుడు కేసీఆర్ వస్తున్నాడని,కేసీఆర్ ని చూడడం కోసం,కేసీఆర్ మాట్లాడితే వినడం కోసం, ప్రజలు కోరుకున్న పాలన అందించి, స్వరాష్ట్రాన్ని తీసుకొచ్చి, పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నిలిపిన చరిత్ర కేసీఆర్ దని,వరంగల్ సభలో పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేయనున్నారని,రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అడ్రెస్ గల్లంతు కాబోతుందని,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మరిచి,అభివృద్ధి పై దృష్టి పెట్టకుండా ఈ ప్రభుత్వ తీరు మారాలని,సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రశ్నించిన ప్రజలకు సమాధానం చెప్పలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని , మహబూబాబాద్ జిల్లాలో ఉన్న బి ఆర్ ఎస్ నాయకులు సమిష్టిగా ముందుకు వెళుతూ కార్యకర్తల్లో నూతన ఉత్సహాన్ని నింపుతున్నారని మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు తరలి వచ్చి ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను జయప్రదం చేయగలరని ప్రజలను మాజీ మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మహబూబాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు, శ్రీకాంత్,శోభన్,శ్రీను,రాజేష్, బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఐ రవికుమార్‌కు ప్రశంసా పత్రం అందజేసిన జిల్లా ఎస్పీ



**తోవ్వ,బయ్యారం,ఏప్రిల్ 17.**
మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన క్రైమ్ రివ్యూ మీటింగ్ ఎస్ పి సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మార్చి 31న జరిగిన సుపారీ మర్డర్ కేసును చెందించిన పోలీస్ ఆఫీసర్లకు ప్రశంసా పత్రాలు అందించారు.ఈ క్రమంలో గార్ల, బయ్యారం సీఐ రవి కుమార్ కు ఎస్పీ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. సుఫారి మర్డర్ కేసులో అత్యంత చకచక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకొని రిమాండ్ కు తరలించడం లో ముఖ్య పాత్ర పోషించిన సీఐ రవి కుమార్ నీ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాధ్ కేకెన్ ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.

# ఐఎన్‌టిఎస్‌ఒలో సత్తా చాటుకున్న శ్రీచైతన్య విద్యార్థులు

**హన్మకొండ, ఏప్రిల్ 17**
జాతీయ స్థాయిలో ఐఎన్‌టఎస్‌ఒ ఒలింపియాడ్లో శ్రీ చైతన్య - సి.ఐ.పి. ఎల్, ఎమ్.పి.ఎల్ బ్రాంచ్ నక్కలగుట్ట విద్యార్థులు అద్భుతంగా రాణించారు.పాఠశాలనుండి 225 మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొనగా 185 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇందులో 65 మంది విద్యార్థులకు ప్రధాన బహుమతులు, బంగారు పథకాలు మెరిట్ సర్టిఫికెట్స్ రాగా, 119 మంది విద్యార్థులకు బంగారు పథకాలు మెరిట్ సర్టిఫికెట్స్ ను సాధించుకున్నారు. ప్రధాన బహుమతిగా ల్యాప్టాప్, మరియు 5 ప్రత్యేక బహుమతులు (2 ట్యాబ్స్ . 2స్మార్‌వాచ్ 2 హెడ్సెట్స్, 1 బ్యాక్ ప్యాక్, 1 లంచ్ బాక్స్) సాధించుకున్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవానికి అతిథిగా విచ్చేసినటువంటి పశ్చిమ వరంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభపాఠవాలను వెలికి తోసే ఇటువంటి పరీక్షలను నిర్వహిస్తున్నందుకు శ్రీచైతన్య యాజమా న్యాన్ని, ఐ ఎన్ టి ఎస్ ఒ ఇంచార్జ్ సంతోష్ ని అభినందించారు.శ్రీచైతన్య డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ శ్రీధర్, టి.ఏమ్ చేతన, ఎ.టి.ఎమ్ రాజేశ్వర రెడ్డి, కే. ఆర్డినేటర్ శివకోటేశ్వర, పాఠశాల ప్రిన్సిహల్ సురేఖ, ఐ.పి.ఎల్, ఎమ్.పి.ఎల్ ఇంచార్జులు ఉదయ్,ఆనంద్, విద్యార్థులను అభినందిస్తు ఈ పరీక్షలో గొప్పగా రాణించినందుకు ఉపాధ్యాయ బృందం. విద్యార్థుల కృషి - తల్లిదండ్రుల ప్రోత్సాహం కారణమని అభినందించారు.ఉత్తీర్ణులైన విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

# 22మంది మావోయిస్టులు అరెస్ట్



**చర్ల, ఏప్రిల్ 17**
తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్‌లోని వివిధ ప్రాంతాల నుండి 22 మంది నక్సలైట్లు, ఇద్దరు రివార్డు ఉన్న మావోయిస్టులు అరెస్టు చేయబడ్డారు. భద్రతా దళాలు మరోసారి పెద్ద విజయాన్ని సాధించాయి. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ ప్రాంతాల నుండి భద్రతా దళాలు 22 మంది నక్సలైట్లను అరెస్టు చేశాయి.వారిలో ఇద్దరికి రివార్డులు కూడా ఉన్నారు. అరెస్టు చేయబడిన నస్లియోబ్కే వద్ద నుండి టిఫిన్ బాంబులు, పేలుడు పదార్థాలు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల నుండి అందిన సమాచారం ప్రకారం, జిల్లాలో నిర్వహిస్తున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా, ఉసూర్ పోలీస్ స్టేషన్, కోబ్రా , సి ఆర్ పీ ఎఫ్ ల సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్ కోసం టెక్మెట్ల వైపు వెళ్ళింది. ఈ ఆపరేషన్‌లో ఏడుగురు నక్సలైట్లు, రేఖపల్లి మిలీషియా సభ్యుడు దేవా మద్వి తండ్రి అందా మాద్వి, వయస్సు 23, రేఖపల్లిలో నివాసం ఉంటున్న రేఖపల్లి మిలీషియా సభ్యుడు చైను మాద్వి తండ్రి మంగడు మాద్వి వయస్సు 20, రేఖపల్లిలో నివాసం ఉంటున్న రేఖపల్లి మిలీషియా సభ్యుడు మల్లా మద్వి తండ్రి హంగ వయస్సు 24 సంవత్సరాలు, రేఖపల్లిలో నివాసం ఉంటున్న రేఖామద్వి తండ్రి వయస్సు 24, రేఖాపల్లి డి.కె.ఎం.ఎస్. రేఖపల్లికి చెందిన రేఖపల్లి వ్యవసాయ శాఖ సభ్యుడు లాలా మీడియం తండ్రి కోస వయస్సు 30, రేఖపల్లి నివాసి మరుద్‌బాక ఆర్పీసీ జనతన సభ్యుడు అందా మాద్వి తండ్రి దేవా వయస్సు 32, రేఖపల్లిలో నివాసం ఉంటున్న రేఖపల్లి డీకేఎంఎస్ సభ్యుడు గంగా మద్వి తండ్రి దేవా వయస్సు 39, రేఖపల్లికి చెందిన 39 మంది పేలుడు పదార్థాలతో టేక్‌మెట్ల అడవిలో పేలుడు పదార్థాలతో పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి టిఫిన్ బాంబు, కార్డెక్స్ వైర్, విద్యుత్ వైర్, కరపత్రాలు స్వాధీనం చేసుకున్నారు. జంగ్లా పోలీస్ స్టేషన్ డి ఆర్ జి ల ఉమ్మడి బృందం బెల్చార్, భూరిపాని కోట్మెటా వైపు సెర్చ్ ఆపరేషన్ కోసం వెళ్ళింది. ఈ ఆపరేషన్ సమయంలో, ఆర్ పీ సి సి యెన్ ఏం సభ్యురాలు సమీలా ఓయం, పటేల్‌పారా చోటేపల్లి నివాసి తండ్రి రమేష్ ఓయం (22), భుమ్కల్ మిలీషియా సభ్యుడు సంతు ఓయం, బడేపల్లి నివాసి తండ్రి సుక్కు ఓయం (23), భుమ్కల్ మిలీషియా సభ్యుడు సాయిబో మద్వి, పటేల్‌పారా బాదేపల్లి నివాసి తండ్రి హిద్మా మద్వి (39), ఆర్ పీ సి మిలీషియా సభ్యుడు రమేష్ ఆర్కీ, 19 ఏళ్ల కోల్నార్ నివాసి తండ్రి పక్లు ఆర్కీ, 22 ఏళ్ల కోల్నా నివాసి తండ్రి పక్లు ఆర్కీ మరియు 22 ఏళ్ల కోల్నార్ నివాసి కె ఏ ఏం ఎస్ సభ్యుడు కోహ్లా ఓయం, భర్త సుఖ్‌రామ్ ఓయం (22) లను బెల్చార్ అడవిలో అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి టిఫిన్ బాంబులు, కార్డెక్స్ వైర్, డిటోనేటర్లు, విద్యుత్ వైర్లు, బ్యాటరీలు, టాంగియా మొదలైనవి స్వాధీనం చేసుకున్నారు. నెల్సనార్ పోలీస్ స్టేషన్ సి ఆర్ పీ ఎఫ్ హేమలపారా క్యాంప్ సంయుక్త బృందం కందకర్క వైపు సెర్చ్ ఆపరేషన్ కోసం వెళ్ళింది. ప్రచారంలో, కందకర్క అడవి నుండి, మూలవాసి బచావో మంచ్ అధ్యక్షుడు, సోమ ఓయం, తండ్రి కోపా ఓయం, వయస్సు 28, లేకవాడ, పోలీస్ స్టేషన్ ఓర్చా, జిల్లా నారాయణపూర్ నివాసి, మూల్వాసి బచావో మంచ్ సభ్యుడు, మున్నా ఓయం, తండ్రి ఇర్వా ఓయామ్, వయస్సు 25, జిల్లా ఓర్వా ఓయామ్, స్త్రావాచ్చా పూర్, జిల్లా పోలీస్ స్టేషన్ నివాసి. జనతన సర్కార్ సభ్యుడు పిలు ఓయామ్, తండ్రి పుసు ఓయం, వయస్సు 35, లేకవాడ, పోలీస్ స్టేషన్ ఓర్చా, జిల్లా నారాయణపూర్ నివాసి, మూల్వాసి బచావో మంచ్ సభ్యుడు, మోతు ఓయం, తండ్రి బుధు ఓయం, వయస్సు 20, లేకవాడ నివాసి, పోలీస్ స్టేషన్ ఓర్చా, జిల్లా నారాయణపూర్, జిల్లా నారాయణపూర్, మన్గా ఓయామ్, కొల్నార్ పి.సి. వయస్సు 22, లేకవాడ నివాసి, పోలీస్ స్టేషన్ ఓర్చా, జిల్లా నారాయణపూర్, సంఘం సభ్యుడు మంగడు ఓయం, తండ్రి కుమ్మ ఓయం, వయస్సు 40, లేకవాడ, పోలీస్ స్టేషన్ ఓర్చా, జిల్లా నారాయణపూర్, సంఘం సభ్యుడు పాండ్రు ఓయం, తండ్రి మాసా ఓయం, వయస్సు 20, లేకవాడ నివాసి, పోలీస్ స్టేషన్ ఓర్చా, జిల్లా నారాయణపూర్, భుమ్‌కల్ మిలిషియా సభ్యుడు రాము ఓయం, తండ్రి కోపా ఓయం, వయస్సు 25, ఓర్చాయామ్ పోలీస్ స్టేషన్‌లో నివాసం ఉంటున్నారు. మున్నీ ఓయం, తండ్రి మాసా ఓయం, వయస్సు 20, లేకవాడ, ఓర్చా పోలీస్ స్టేషన్, నారాయణపూర్ జిల్లా నివాసి. అరెస్టయిన నక్సలైట్ల నుండి టిఫిన్ బాంబు, కార్డెక్స్ వైర్, డిటోనేటర్, ఎలక్ట్రిక్ వైర్, బ్యాటరీ తవ్వే సాధనం, టాంగియా మరియు నక్సల్ సాహిత్యం మొదలైనవి స్వాధీనం చేసుకున్నారు.ఉసూరు జంగ్లార్ ,నెల్సనార్ వేరు వేరు పోలీస్ స్టేషన్ లలో అరెస్ట్ చేసిన మావోయిస్టులను చట్టపరమైన చర్యలు తర్వాత వారిని బీజాపూర్ న్యాయస్థానం ముందు హాజరు పరిచారు .

# పేదల దాహార్తికి చలివేంద్రం ఏర్పాటు

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**చర్ల, ఏప్రిల్ 17**
చర్ల మండలంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం చర్ల బి ఆర్ ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మండల కార్యాలయంలో చలివేంద్రాన్ని ప్రారంబించారు ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ ఎండలు తీవ్రంగా ఉండడంతో ఆదివారం సంతకు వచ్చే ప్రజలకు నీళ్లు కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని పార్టీ నాయకులతో చర్చించి 22 వేలు పెట్టి స్టీల్ ఫ్రిజ్ ఏర్పాటు చేశాం అని అన్నారు. అనంతరం చర్ల పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని చర్ల మండలం లోని ప్రతీ గ్రామంలో పార్టీ జెండాను ఎగురవేయాలని అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ కోదండరామయ్య, పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పాల సౌజన్య,పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్,అజీజ్ పోలిన రామచంద్ర రావు, సీతాపతి రాజు, దినసరపు భాస్కర్ రెడ్డి ,సూర్యనారాయణ రాజు, గొర్ల రాజబాబు, పంజా రాజు,తడికల బుల్లేబ్బాయి, కోరం నాగేంద్ర, పొడియం మురళి,కారం కన్నారావు, రాట్నాల శ్రీరామ్మూర్తి,తెల్లం లక్ష్మీనారాయణ,అంబోజి సతీష్, సంతపూరి సతీష్,గాదంశెట్టి కిషోర్,పాగా రాంప్రసాద్, వేల్పుల సమ్మయ్య,కుకడపు సాయి, ఆర్ఎంపి రాజు,ఎడ్ల రామదాసు, మేడి నరసింహారావు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల ఇలాఖాలో జిల్లా ఎస్పీ పర్యటన

**నిషేదిత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలు అందించడమే లక్ష్యం**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**పూసుగుప్ప నుండి చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు వరకు నిర్మితమైన 2 కిలోమీటర్ల బీటి రోడ్డును సందర్శించిన జిల్లా ఎస్పీ**



**చర్ల, ఏప్రిల్ 17**
చర్ల మండలంలోని పూసుగుప్ప గ్రామం నుండి చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు వరకు నిర్మాణ పనులు పూర్తయిన 2 కిలోమీటర్లు బీటి రోడ్డును గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సందర్శించారు.చర్ల నుండి ద్విచక్ర వాహనాల ద్వారా పూసుగుప్ప వరకు ఇప్పటి వరకు పూర్తయిన నిర్మాణంలో ఉన్న కాజ్ వే లు,కల్వర్ట్ ల పనులను పరిశీలించారు. అనంతరం పూసుగుప్ప చేరుకొని అక్కడ నుండి ఇటీవల పూర్తయిన రెండు కిలోమీటర్ల బీటీ రోడ్డును సందర్శించారు.సుమారుగా మూడు కోట్ల రూపాయల వ్యయంతో పూసుగుప్ప నుండి చత్తీస్గడ్ లోని రాంపురం మరియు భీమారం గ్రామాలలో నివసించే ఆదివాసి ప్రజలకు ఉపయోగపడేలా ఈ రోడ్డును నిర్మించడం జరిగిందని తెలిపారు. నిషేధిత మావోయిస్టులు ఆదివాసి ప్రజలను అభివృద్ధికి దూరం చేయాలని చూస్తున్నారని అన్నారు.ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ద్వారా వారికి విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.అతి త్వరలోనే పూసుగుప్ప,చెన్నాపురం గ్రామాలలో దాదాపుగా పూర్తయిన మొబైల్ హాస్పిటళ్లను ప్రారంభించను న్నామని అన్నారు.అదేవిధంగా ఆదివాసీ ప్రజలకు ఉపయోగపడే ఏ అభివృద్ధి కార్యక్రమాన్నైనా ముందుండి పూర్తి చేయడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస పాలసీకి ఆకర్షితులై మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న వివిధ క్యాడర్లకు చెందిన చాలామంది ఇప్పటికే లొంగిపోయారని, మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న మిగిలిన నాయకులు సభ్యులు కూడా లొంగిపోయి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

# తొవ్వ

epaper.thovvanews.in
web:thovvanews.in

శుక్రవారం 18 - 04 - 2025

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 255 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజిలు : 4 వెల : 5/-


## మెట్రో రైల్ ప్రయాణికులకు ఎల్ అండ్ టి షాక్

తొవ్వ, ఎల్బీ నగర్ ఏప్రిల్ 18:



మెట్రో రైల్ ప్రయాణికులకు ఎల్ అండ్ టి షాక్ ఇచ్చారు .ఎల్ అండ్ టి .రూ.6500 కోట్ల భారీ నష్టాల్లో ఉన్నట్లు తెలిపిన ఎల్ అండ్ టి మెట్రో సంస్థ.కోవిడ్ సమయంలో తీవ్రంగా నష్టపోయామని, మెట్రో చార్జీలు పెంచాలని అప్పటి ప్రభుత్వాన్ని కోరిన ఎల్ అండ్ టి సంస్థ.ఛార్జీల పెంపు తధ్యమని అంటున్న ఎల్ అండ్ టి సంస్థ.ఇటీవల బెంగళూరులో 44% మెట్రో చార్జీలు పెరగడంతో, హైదరాబాద్ లో ఎంత పెంచాలనే యోచనలో మెట్రో సంస్థ.ఇప్పటికే రూ.59 హాలిడే సేవర్ కార్డు రద్దు, మెట్రోకార్డుపై రద్దీ వేళల్లో 10% డిస్కౌంట్ ఎత్తివేసిన సంస్థ.

# మీ నాయకులే ప్రభుత్వాన్నికూల్చమంటున్నరు ....!

## పార్టీ పడదోయడానికి కాంగ్రెస్ నేతలే చందాలు వేస్తామంటున్నారు ...

## భారస వర్కింగ్ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వాక్యాలు

తొవ్వ డెస్క్, ఏప్రిల్ 16బీ

మీ నాయకులే ప్రభుత్వాన్ని కూల్చమంటున్నరు ....!అయిన మేము కూల్చం మీ పాలనా వినోదం చూస్తామంటూ భారస వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ గురువారం ఆసక్తికర వాక్యాలు చేశారు . కాంగ్రెస్ నేతలే చందాలు ఇస్తామంటున్నరుబి ఆర్ ఎస్ నేత ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అక్షర సత్యం కావని సర్కార్ను కూల్చాల్సిన ఖర్మ మాకు లేదన్నారు ్న తెలంగాణలోనూ బంగ్లాదేశ్ పరిస్థితి రిపీట్ అవుతుందని కాంగ్రెస్ నేతలు చేసే పనులను భరించలేక ప్రజాగ్రహం మొదలైతే దానికి ఎవరేం చేయగలరని ప్రశ్నించారు. ప్రజలు తమ వద్దకు వచ్చి ఈ ప్రభుత్వాన్ని ఎన్ని రోజులు భరించాలని ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. బంగ్లాదేశ్లో తిరుగుబాటు వచ్చినట్లు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే తరిమేస్తారని ఘాటు వ్యాఖ్యలుచేశారు. ప్రజాగ్రహంలో ఇంతకంటే పెద్ద పెద్ద నియంతలే కొట్టుకుపోయారన్నారు. సీఎంగా రేవంత్రెడ్డినే కొనసా గాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. అప్పుడే కాంగ్రెస్ అంటే ఓటు వేయడానికి మరో 20 ఏళ్లు ముందుకు రారని విమర్శించారు. బీజేపీకి నెలాఖరు వరకు గడువు కంచ గచ్చిబౌలి



భూములపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని కేటీఆర్ అన్నారు. భూముల కోసం పోరాడిన విద్యార్థులు, ప్రజాసంఘాలను అభినందిస్తున్నా మన్నారు. తాము గతవారం రోజులుగా ఏం చెప్పామో సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ అదే చెప్పిందన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై వ్యవహారంపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించాలని సెంట్రల్ కమిటీ చెప్పిందని, కమిటీ సూచన ప్రకారం విచారణ జరిపిస్తే బీజేపీఎంపీతో సహా అందరూ దొరుకుతారని, ఈ విషయంలోప్రధాని మోడీ, బీజేపీ మాటలు చెప్పడం కాదని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆర్థిక దోపిడీ, పర్యా వరణంపై అరాచక దాడి విషయంలో ప్రధాని స్పందించాలని లేకుంటే ఈ పాపంలో మీకూ వాటా ఉందని అనుకోవాల్సి వస్తుందన్నారు. నిబంధనలు తుంగలోకి తొక్కి పర్యావరణ హననానికి పాల్పడి, భారీ అవినీతికి పాల్పడిన రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై వెంటనే సీవీసీ, సీబీఐ, ఎస్ఎఫ్ఎస్ఐవో, ఆర్బీఐ, సెబీ విచారణ జర పాలని, కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో చర్యల కోసం ఈ నెలాఖరు వరకు చూస్తామని, అయినా చర్యలు తీసుకోకపోతే ప్రజా క్షేత్రంలో బీజేపీ వైఖరిని ఎండగడతామని హెచ్చరించారు.

### దూకుడు.. దోపిడీ.. అంతా సీఎందే

కంచ గచ్చిబౌలి భూముల విషయంలో దూకుడు, దోపిడీ అంతా ముఖ్యమంత్రిదేనని కానీ అధికారులను బలిపశువులు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో తనపై ఆరోపణలు చేస్తే మంత్రి హెూదాలో తానే విధానపరమైన నిర్ణయం తీసుకు న్నానని చెప్పాను. అందులో అధికారులను బలిపశువును చేయలేదన్నారు. ఇప్పుడు రేవంత్రెడ్డి ఈ అంశంలో నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందులో అధికా రులను బలిపశువులను చేస్తామంటే కుదరన్నారు. కొంత మంది పోలీసులు రేవంత్రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పని చేస్తున్నారని ధ్వజమెత్తారు. చట్టప్రకారం నడుచుకోని అధికారులపై సుప్రీంకోర్టుకు వెళ్తామని, ఊచలు లెక్కపె ట్టేలా చేస్తామని హెచ్చరించారు

## పుప్పాలగూడలో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్

## తెలంగాణ ఐటి కి పెద్ద పీఠ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి "మల్లు భట్టి విక్రమార్క "

తొవ్వ డెస్క్ ,ఏప్రిల్ 17:

పుప్పాలగూడలో 450 ఎకరాల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర ఉప ముఖ్యంమత్రి భట్టి విక్రమార్క అన్నారు గురువారం మీడియా సమావేశంలో రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబు తో . గతంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్ అధికారులు, రెవెన్యూ, స్పెషల్ పోలీసు సొసైటీలకు కేటాయించిన భూముల్లో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.సుప్రీంకోర్టు రద్దు చేసింది :



సుమారు 5 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో ఐటీ నాలెడ్జ్ హబ్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. పుప్పాలగూడలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఐఏఎస్లు, రెవెన్యూ అధికారులు, స్పెషల్ పోలీస్ మ్యూచువల్ కో–ఆపరేటివ్ సొసైటీలకు గతంలో ప్రభుత్వం కేటాయించిన 200 ఎకరాలను సుప్రీంకోర్టు రద్దు చేసినట్లు అధికారులు వివరించారు.ఏఐ టెక్నాలజీ వాటి పక్కన టీజీఐఐసీకి చెందిన మరో 250 ఎకరాలు ఉన్నట్లు మంత్రులకు తెలిపారు. ఏఐ టెక్నాలజీలో వేగంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలని మంత్రుల సబ్ కమిటీ స్పష్టం చేసింది. పుప్పాలగూడలో 450 ఎకరాల్లో నాలెడ్జ్ హబ్ అభివృద్ధి చేస్తూ దశాబ్దాలుగా కొనసాగుతున్న హైదరాబాద్ ప్రగతిని మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారు. కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీఎస్ శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.







https://epaper.thovvanews.in

## దారుణం..కన్నబిడ్డలనే కత్తితో నరికిన కసాయి తల్లి

తొవ్వ : 17 ఏప్రిల్ ,హైదరాబాద్ ప్రతినిధి



జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధి బాలాజీ లేఔట్ సహస్ర మహేశ్ హైట్స్ అపార్ట్‌మెంట్‌లో జరిగిన ఘటనలో కన్నతల్లే తన పిల్లల్ని చంపి కర్కశత్వానికి తెరలేపింది వివరాల్లోకి వెళితే హర్షిత్ రెడ్డి (11) ఆశిష్ రెడ్డి(8)నిఅనే ఇద్దరు చిన్నారులను కొబ్బరిబోండాం నరికే కత్తితో నరికి దారుణ హత్య.చేసింది తల్లి తేజ ఈ ఘటనలో హర్షిత్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందగా, ఆశిష్ రెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి.చెందారు బిడ్డలను నరికిన తర్వాత అదే బిల్డింగ్ ఆరో అంతస్తు నుంచి దూకి తల్లి తేజ ఆత్మహత్య చేసుకున్నారు .కుటుంబ కలహాలతో తేజ మానసిక పరిస్థితి సరిగా లేనట్లుగా చెబుతున్న పోలీసులు. కేసు నమోదు చేశారు

## ఇక్రిశాట్ కేంద్రంలో కనిపించిన చిరుత



తొవ్వ : 17 ఏప్రిల్ ,హైదరాబాద్ ప్రతినిధి

పటాన్ చెరులోని ఇక్రిశాట్ కేంద్రంలో కనిపించిన చిరుత సంచలనంగా మారింది. గత రెండు రోజులుగా చిరుత భయంతో వణికిపోయిన కార్మికులు మళ్లీ పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.చిరుతను పట్టుకోవాలని అటవీ శాఖ అధికారులు బోన్‌లు ఏర్పాటు చేసి, రాత్రివేళ రెండు మేకలను బలిగా పెట్టారు. చివరకు, ఆ బలికి చిక్కిన చిరుతను అధికారులు సజీవంగా పట్టుకొని జూ పార్క్‌కు తరలించారు.అయితే, మరో చిరుత కూడా ప్రాంతంలో సంచరిస్తోందన్న సమాచారం అధికారులను మరింత అప్రమత్తం చేసింది. దీనిపై మరింత నిఘా కొనసాగిస్తున్నారు.

## ఐఐటీ హైదరాబాద్ భారత రక్షణ రంగంలో కీలక ముందడుగు



తొవ్వ ,హైదరాబాద్ ఏప్రిల్ 17: ,

భారత రక్షణ రంగంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తూ, %××ు% హైదరాబాద్ కీలక ముందడుగు వేసింది. సింప్లిఫోర్జ్ క్రియేషన్స్ మరియు భారత సేనతో కలిసి, లేహ్ ప్రాంతంలోని 11,000 అడుగుల ఎత్తులో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 3%ణ% ప్రింటెడ్ బంకర్‌ను నిర్మించింది.ప్రొఫెసర్ కె.వి.ఎల్. సుబ్రహ్మణ్యం నేతృత్వంలో పరిశోధక బృందం, లధక్‌లోని తీవ్రమైన వాతావరణాన్ని తట్టుకునేలా ప్రత్యేక కాంక్రీట్ మిశ్రమాన్ని అభివృద్ధి చేసింది. ఈ బంకర్‌ను స్థానిక పదార్థాలతో కేవలం 14 గంటలలోనే సైట్ వద్దే ముద్రించడం జరిగింది.ఈ ప్రాజెక్టు, భారత్ రక్షణ రంగం మరియు 3%ణ% నిర్మాణ సాంకేతికతలో చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుంది.

## గ్రూప్-1 నియామకాలు ఆపండి టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశాలు

## సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయండి .... నియామకాలు చేపట్టకండ

తొవ్వ, హైదరాబాద్ ,ఏప్రిల్ 19:

గ్రూప్-1 నియామకాలకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయొచ్చని కానీ నియామకాలు చేపట్టొద్దని



టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. పిటీషనర్ల తరఫు న్యాయవాది దాఖలు చేసిన అఫిడవిట్‌పై కౌంటర్ దాఖలు చేయాలని టీజీపీఎస్సీ న్యాయవాదిని ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈ నెల 28వ తేదీకి వాయిదా వేసింది.పిటీషనర్ల తరఫు న్యాయవాది వాదనలు : గ్రూప్-1 మెయిన్స్ పత్రాల మూల్యాంకణంలో అవకతవకలు జరిగాయని, తిరిగి మూల్యాంకణం చేయాలని, లేదా మెయిన్స్ పరీక్షలను రద్దు చేసి మరోసారి పరీక్షలు నిర్వహించాలని కోరుతూ పరమేశ్‌తో పాటు మరో 19 మంది గ్రూప్-1 అభ్యర్థులు పిటీషన్లు దాఖలు చేశారు. ఈ పిటీషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు విచారణ చేపట్టారు. మూల్యాంకణంలో అవకతవకలు చోటు చేసుకోవడం వల్ల చాలా మంది అభ్యర్థులకు తక్కువ మార్కులు వచ్చాయని పిటీషనర్ల తరఫున న్యాయవాది రచనా రెడ్డి కోర్టుకు తెలిపారు. రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల్లో కొంత మందికి మార్కులు తగ్గగా మరికొంత మంది అభ్యర్థులకు మార్కులు పెరిగాయని ఆమె వాదించారు.పూజితా రెడ్డి అనే అభ్యర్థికి 482 మార్కులు వ్చచాయని రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా 60 మార్కులు తగ్గి 422 మార్కులే వచ్చాయని దీనివల్ల ఆమె ర్యాంకులో వెనుకబడిపోయారని రచనా రెడ్డి వాదించారు. మెయిన్స్ పరీక్ష నిర్వహించే సమయంలోనూ కేంద్రాల కేటాయింపులో నిబంధనలు పాటించలేదన్నారు. ఓ కేంద్రంలో కేవలం మహిళా అభ్యర్థులను మాత్రమే కేటాయించారని, ఇంకో సెంటర్‌లో కేవలం పురుష అభ్యర్థులు మాత్రమే ఉన్నారని, చట్ట ప్రకారం ఇది విరుద్ధమన్నారు. ఒకే మార్కులు వచ్చిన అభ్యర్థులకు వేర్వేరు ర్యాంకులు వచ్చాయన్నారు. వెనుక వెనుక కూర్చున్న అభ్యర్థులకు ఒకే విధంగా మార్కులు రావడాన్ని బట్టి చూస్తే అక్రమాలు జరిగాయని రచనా రెడ్డి కోర్టుకు తెలిపారు.టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది వాదనలు : కొన్ని కేంద్రాల్లోని అభ్యర్థులకు అత్యధిక మార్కులు వచ్చాయని, మరికొన్ని కేంద్రాల్లోని అభ్యర్థులకు కనీస మార్కులు కూడా రాలేదన్నారు. గ్రూప్-1 ర్యాంకింగ్‌లో అవకతవకలు జరిగాయనడం, కేవలం అభ్యర్థుల అపోహ మాత్రమేనని, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు వార్తలు చూసి అలా భావిస్తున్నారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ రెడ్డి కోర్టుకు తెలిపారు. పూజితారెడ్డి అనే అభ్యర్థి తనకు 422.5 మార్కులు వస్తే వాటిని దిద్దుకొని 482.5 మార్కులు వచ్చినట్లు చూపించుకుందని, దీన్ని గుర్తించిన టీజీపీఎస్సీ ఆమెకు షోకాజ్ నోటీసు కూడా ఇచ్చినట్లు రాజశేఖర్ రెడ్డి తెలిపారు.








# చంద్ర బాబు గుడ్‌ఫ్రైడే కానుక

తొవ్వ డెస్క్ ,ఏప్రిల్ 18బీ



గుడ్‌ఫ్రైడే కానుకగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాస్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు గుడ్?న్యూస్ చెప్పారు. వారికి నెలకు రూ.5000ల చొప్పున గౌరవ వేతనం విడుదలకు సీఎం పచ్చజెండా ఊపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాస్టర్లకు గౌరవవేతనం ఇస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.ఈ మేరకు ఏపీ వ్యాప్తంగా 8,427 మంది పాస్టర్లకు 2024 మే నుంచి నవంబర్ వరకు 7 నెలల కాలానికి రూ.30 కోట్లు విడుదల చేశారు. యువగళం పాదయాత్ర సమయంలో పాస్టర్లకు గౌరవ వేతనం అందిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం హామీని అమలు చేసింది

# భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

## ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్

తొవ్వ , డోర్నకల్ ఆర్ సి ఇంచార్జీ , ఏప్రిల్ 18:

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం కానున్నట్లు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం 2025, అవగాహన సదస్సు కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి, రెవెన్యూ డివిజన్ అధికారులు కృష్ణవేణి,గణేష్ సంబంధిత అధికారులతో కలిసి మరిపెడ, కురవి మండలాల రైతు వేదికలలో సదస్సులను రాష్ట్ర గీతం పాడి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం( భూమి హక్కుల రికార్డు చట్టం-2025 ) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని, చట్టం తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి సి.ఎం.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించిఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.గతంలో ధరణి ద్వారా భూ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు.ధరణి ద్వారా తప్పుడు ఏ.జి..పి.లతో దొంగ రిజిస్ట్రేషన్ లు జరిగిన ఉదంతాలు తెలిపారు..ధరణి లో ఉన్న లోపాలు సవరించి భూ సమస్యల పరిష్కారం కు ప్రభుత్వం భూ భారతి అర్.ఓ.అర్ చట్టం తీసుకువచ్చిందని అన్నారు. ప్రతి రోజూ గ్రామాల్లో ప్రజల నుండి వచ్చే సమస్యల్లో 90 శాతం భూ సమస్యలు అని తెలిపారు.పేద రైతులకు భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో భూ భారతి చట్టం ద్వారా పేద రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. భూ భారతి చట్టం ను ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా అమలులోకి వచ్చిందని అన్నారుభూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు . అందరి అభిప్రాయాలు సేకరించి, చర్చించిన పిదప ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులలో ఎక్కువగా భూ సమస్యలతో వస్తున్నట్లు తెలిపారు. ధరణిలో తప్పొప్పుల సవరణకు రెవెన్యూ అధికారులకు ఎలాంటిఅధికారాలు లేవని,సమస్యలు తీరాలంటే కోర్టులను ఆశ్రయించవలసి వచ్చేదని అన్నారు.సర్వే నెంబర్ లు మిస్ అవడం,తెల్ల కాగితం మీద రాసుకొని కొనుగోలు చేసిన భూములకు ఎటువంటి హక్కులు లేవని,ఇనాం భూములకు ఓ.అర్.సి.,38 ఈ సర్టిఫికెట్ మొదలగు మార్గాల ద్వారా భూమి హక్కులు సంక్రమించిన పుడు ధరణి లో నమోదుకు ఎలాంటి నియమాలు లేవని తెలిపారు అన్ని భూ సమస్యలకు భూ భారతి పరిష్కారం చూపుతుందని అన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు లాగానే ప్రతి భూమికి భూదార్ కార్డ్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు.భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు.తహశీల్దార్ దగ్గర పరిష్కారం కాకుంటే అర్.డి. ఓ కు,అర్.డి. ఓ దగ్గర కాకుంటే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు జిల్లా కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరాలు ఉంటే భూమి ట్రిబ్యునల్ కు రెండవ అప్పీల్ వెళ్ళ వచ్చని







తెలిపారు. రిజిస్ట్రేషన్,మ్యూటేశన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే మ్యాప్ తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుందని తెలిపారుజిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూభూ సమస్యల పరిష్కారానికి చాలా మంచి వేదిక భూభారతి అని,భూ భారతి చట్టం లో భూమి రికార్డ్ లో లేకున్నా ,తప్పులు ఉన్నా,సెక్షన్ 4,సబ్ సెక్షన్ 5,6 కింద దరఖాస్తు పెట్టుకొంటే సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు.జూన్ 2 నుండి ఆగస్టు 17 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించ నున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు గ్రామాలకు వస్తారని తెలిపారు.గ్రామంలో నిర్ణీత రెండు పేజీల దరఖాస్తు పెట్టుకొంటే సమస్యను పరిష్కరిస్తారని తెలిపారు.3,4 నెలల్లో రిజిస్ట్రేషన్ వ్యవస్థ లో విప్లవాత్మక మార్పులు రానున్నట్లు తెలిపారు. 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్ లను నియమించి మ్యాప్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసి

# నారీ శక్తి .... ఆర్థిక పరిపుష్టి ...

## మహిళా ఆర్థిక స్వాలంబన దిశగా పథకాల అడుగు

తొవ్వ అంతర్జాలం , ఏప్రిల్ 19:

మహిళా శక్తి మహోన్నత శిఖరాలను దాటింది ఒకపుడు వాంతిఇంటికే పరిమితమైన ఆమె నేడు విశాల వాణిజ్య ప్రపంచంలో అడుగులు వేసింది దేశ ఆర్థిక స్థిరత్వానికి మహిళా రంగం ఆర్థిక పురోగతి సాధించడం ఎంతో అవసరం ఆదిశగా కేంద్రం అనేక పథకాలతో"నారీ ఆర్థిక స్వాలంభన దిశగా అడుగులు వేస్తోంది . ఇక కార్పొరేట్ ప్రపంచాన్ని మహిళలు పాలిస్తున్నారు . ఆర్థికంగా ఇంటిని సరిదిద్దడంమే కాకుండా తమ స్వంత కాళ్ళ పై ఆర్థికంగా నిలదొకక్కుకుంటున్నారు . మహిళల ఆర్థిక సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. ముఖ్యంగా వారి ఆర్థిక స్వాతంత్ర్యం కోసం అనేక పథకాలను తీసుకొచ్చి 2025లోనూ అమలు చేస్తోంది.

### లఖ్?పతి దీదీ పథకం

లఖ్?పతి దీదీ స్కీమ్ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కీలకమైన మహిళా సాధికారత పథకాలలో ఒకటి. ఈ పథకం కింద స్వయం సహాయక బృందాలలో ఉన్న 2 కోట్ల మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది. ఈ పథకం కింద రూ. లక్షకుపైగా వడ్డీ లేని రుణాలను మహిళలను ప్రభుత్వం అందిస్తోంది.

### డ్రోన్ దీదీ పథకం

ఈ పథకం కింద దాదాపు 15,000 స్వయం సహాయక బృందాలకు చెందిన మహిళలకు వ్యవసాయంలో డ్రోన్ల వాడకంపై శిక్షణ ఇవ్వాలన్నదే లక్ష్యం. పంట పర్యవేక్షణ, ఎరువుల పిచికారీ, విత్తనాలు వేయటం వంటివి నేర్పిస్తారు. గ్రామీణ భారతదేశం అంతటా భూమి రికార్డులను డిజిటలైజ్ చేయడానికి, వ్యవసాయ భూమిని మ్యాప్ చేయడంలో కూడా ఇవి ఉపయోగపడతాయి.

### మిషన్ ఇంద్రధనుష్

మహిళా సాధికారత కోసం తీసుకొచ్చిన మరో ప్రతిష్ఠాత్మక పథకం మిషన్ ఇంద్రధనుష్. ఈ పథకం కింద జిల్లాలోని గర్భిణీలు, పిల్లలకు టీకాలను సకాలంలో వేస్తారు.

### ముద్రా యోజన

సూక్ష్మ, చిన్నతరహా వ్యాపారాలు చేసే మహిళలకు ముద్రా యోజన రుణాలను మంజూరు చేస్తారు. మహిళలు యజమానులుగా ఉన్న సంస్థలకు పూచీకత్తు లేకుండానే రూ.20 లక్షల వరకు రుణాన్ని ఇస్తారు. దీనిపై వడ్డీ రేటు చాలా తక్కువగా ఉంటుంది.

### ట్రెడ్ స్కీమ్

మహిళా వ్యాపారవేత్తలకు ప్రోత్సహించడానికి తీసుకొచ్చిన స్కీమ్ ట్రెడ్ (%ు=జూూణ%). ఈ పథకం ద్వారా మహిళలకు తయారీ, సేవలు, వ్యాపార రంగాల్లో కావాల్సిన రుణం, శిక్షణ వంటి సహకారాన్ని ప్రభుత్వం అందిస్తోంది. మొత్తం ప్రాజెక్టు ఖర్చులో 30 శాతం వరకు ప్రభుత్వం గ్రాంట్ కింద అందజేస్తుంది. మొత్తం రూ.30 లక్షల వరకు లోన్ మంజూరు అవుతుంది. దీన్ని బ్యాంకులు ఇస్తాయి.

### ఉజ్వల యోజన

దేశంలోని పేద మహిళల కోసం ప్రారంభించిన స్కీమ్ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన. ఈ స్కీమ్ కింద దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికి ఉచిత గ్యాస్ కలెక్షన్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది.

### స్టాండప్ ఇండియా మిషన్

ఎస్సీ, ఎస్టీ మహిళా వ్యాపారవేత్తలకు స్టాండప్ ఇండియా పథకం కింద రూ.10 లక్షల నుంచి రూ.కోటి వరకు రుణాలను ఇస్తారు. ప్రాజెక్టు వ్యయం మొత్తంలో 75 శాతం వరకు లోన్ మంజూరు అవుతుంది. ఈ స్కీమ్ మహిళలకు వ్యాపార పెట్టుబడిని అందిస్తుంది.

### ప్రధాన మంత్రి ఆవాస్ యోజన

దేశంలోని పేదలకు పక్కా ఇళ్లు కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన పథకం ప్రధానమంత్రి ఆవాస్? యోజన. మహిళల పేరిట ఇళ్లు కేటాయింపు జరగడం వల్ల వారి సాధికారితకు మేలు చేకూరుతుంది.

రాబడికి ఎలాంటి ఢోకా ఉండదు.

సాధికారతనుందించడంలోయోగపడతాయి.

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.

శుక్రవారం 18 ఏప్రిల్ 2025 పేజీలు 2

తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

## కాంట్రాక్ట్ టీచర్ల గాంధీభవన్ ముట్టడి

### పోస్టులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

**హైదరాబాద్,ఏప్రిల్17:**తెలంగాణ రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌ను ముట్టడించారు. మొత్తం 12 విశ్వవిద్యాలయాల్లో సుమారు 1,400 మంది కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీ-చర్స్ జేఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ సామర్ల విజయేందర్ రెడ్డి నాయకత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులర్ చేస్తామని చెప్పిన మాటలను మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# రుణ పరిమితి ఖరారు..



- 122 పంటలకు వర్తింపు
- ఈసారి స్వల్పంగానే పెంపుదల
- వరికి రూ.45వేలు, పత్తికి రూ.21వేల పరిమితి
- నాబార్డు వ్యవసాయ రుణ లక్ష్యం రూ.3189.07 కోట్లు

**సిరిసిల్ల :**

వానాకాలం సీజన్ ఆరంభానికి ముందే పంట రుణాల పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్) ప్రణాళికను ఖరారు చేశారు. రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ నిర్ణయం మేరకు 2025-26 వానాకాలం, యాసంగి సీజన్‌లకు సంబంధించిన 122 పంటలకు సంబంధించి రుణ పరిమితిని పెంచారు. గతేడాదితో పోలిస్తే రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాగు చేసే ప్రధాన పంటల్లో కొన్ని పంటలకు మాత్రమే స్వల్పంగా పరిమితి పెరిగింది. జిల్లాలో ప్రధానంగా వరి సాగు ఎక్కువగా ఉంటుంది. ఈసారి వరి, కంది, మొక్కజొన్న, మినుములు, పెసర, శెనగ, జొన్న తదితర పంటలకు రుణ పరిమితి పెంచలేదు. పత్తి సాగుకు రూ.2 వేలు మాత్రమే పెంచారు. గతేడాది రూ.46 వేల వరకు ఉండగా ఈసారి రూ.48 వేలకు పెరిగింది. పాడి రైతులకు డెయిరీ పెట్టుకోవడానికి అవుకు, గేదెకు రూ.33 వేల నుంచి రూ 35 వేల వరకు రుణం ఇవ్వాలని సూచించారు. గొర్రెలు,మేకలు కొనుగోలుకు సంబంధించి రూ.29 వేలు, ఒక్కో కోడిపిల్లకు రూ.200 నుంచి రూ.210 చొప్పున, చేపలు ఒక హెక్టార్‌కు రూ.4 లక్షలు ఇవ్వాలని నిర్ణయించారు.

స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకర్లు రుణ లక్ష్యాలను అధిగమించే ప్రయత్నం చేస్తున్న రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.3948.01 కోట్లు జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంక్(నాబార్డ్) రుణం అందించాలని ప్రణాళికలు రూపొందించింది. ప్రొటెన్షియల్ లింక్‌డ్ క్రెడిట్ ప్లాన్(పీఎల్‌పీ)ని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సమక్షంలో గత నెలలో నాబార్డు డీడీఎం దిలీప్ చంద్రం, ఎల్‌డీఎం మల్లికార్జున్‌రావు, డీఆర్‌డీవో శేషాద్రి, డీసీవో రామకృష్ణలు విడుదల చేశారు. దాని ప్రకారం జిల్లాకు రూ.3948.01 కోట్ల రుణ సహాయాన్ని అందించాలని జిల్లాలోని బ్యాంక్‌లకు నిర్దేశించింది.



## సొరగం మార్గంలో కొనసాగుతున్న సహాయకచర్యలు

### మూడు షిఫ్టుల్లో ముమ్మరంగా పనులు

**అచ్చంపేట,ఏప్రిల్17:** శ్రీశైలం ఎడమ గట్టు సొరంగంలో గల్లంతైన కార్మికుల ఆచూకీ కోసం మూడు షిఫ్టులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి వెల్లడించారు. ఘటన జరిగి 54 రోజులుగా గడుస్తున్నా గల్లంతైన వారి జాడ తెలియరాకపోవడంతో కార్మికుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎస్ఎల్‌బీసీ చేపట్టిన సహాయక చర్యలపై ప్రత్యేక అధికారి గురువారం కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ తెలుసుకునేందుకు డీ-1, డీ- 2 ప్రాంతాలలో అన్వేషణ జరిగిందని, ప్రస్తుతం డీ-2 ప్రాంతంలో పూర్తిస్థాయిలో మట్టి తవ్వకాలు, టీ-బీఎం కత్తిరింపు పనులు కొనసాగుతున్నాయని వివరించారు. డీ-2 ప్రాంతంలో 5 ఎస్కవేటర్ల సహాయంతో పెద్ద బండ రాళ్లను తొలగిస్తూ , అత్యధికంగా ఉన్నటు-వంటి మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా టన్నెల్ బయటకి పంపుతున్నామని వెల్లడించారు. ఊట నీటిని నిర్విరామంగా బయటకు పంపించేస్తున్నట్లు- తెలిపారు. టన్నెల్ లోపల ప్రమాదం సంభవించిన ప్రాంతాన్ని నిషిద్ధ ప్రదేశంగా గుర్తించి కంచె ఏర్పాటు-చేసినట్లు-, టన్నెల్ నిపుణులు ప్రమాద ప్రదేశాన్ని నిరంతరం పరిశీలనలో ఉంచినట్లు-, సహాయక చర్యల్లో పాల్గొంటు-న్న సిబ్బందికి తగు జాగ్రత్తలు సూచించినట్లు- పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కేంద్ర రాష్ట్ర సహాయక బంధాల ఉన్నతాధికారులు, జేపీ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యం

**కాంగ్రెస్ అంటే జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి అంటే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న :- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**జగిత్యాల,ఏప్రిల్ 17**

ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్నీ పరిరక్షించాలి.అల్లిపూర్ లో ఘనంగా జై బాపు.. జై భీమ్.. జై సంవిదాన్.. అంబేద్కర్ విగ్రహంతో పాటు, సుభాష్ చంద్ర బోస్, చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు..కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని,.రాజ్యాంగ ప్రతులతో రాజ్యంగ పరిరక్షణ పాదయాత్ర.కార్యకర్తల్లో ఉరకలెత్తిన ఉత్సాహం.ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డీ.రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్.జగిత్యాల నియోజక వర్గంలోని రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అల్లిపూర్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు జీవన్ రెడ్డి కి, జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ జగిత్యాల జిల్లా పరిశీలకులు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అల్లీపూర్ అంబేద్కర్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహానికి మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డితో పాటు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ జగిత్యాల జిల్లా పరిశీలకులు రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, మండల ఇంచార్జి షై లెందర్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.భారత రాజ్యాంగ నిర్మాణ అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ ప్రతులను ప్రదర్శించారు. రక్షిద్దాం..రక్షిద్దాం..రాజ్యాంగాన్ని రక్షిద్దాం.అంబేద్కర్ ఆలోచన విధానం అమలు చేద్దాం.రాహుల్ గాంధీ నాయకత్వం వర్తిల్లాలి.జీవన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు.వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దారిపొడవున కదిలారు. కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నినాదాల చేస్తూ డీజే పాటల మధ్య అంబేద్కర్ చౌరస్తా నుండి రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు.వందలాది మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, అంబేద్కర్ చిత్ర పటాలు, రాజ్యాంగ ప్రతులు పట్టుకొని అల్లిపూర్ గ్రామంలో భారీ పాదయాత్ర చేశారు.జీవన్ రెడ్డి అంబేద్కర్ చిత్ర పటం పట్టుకొని రాజ్యాంగ పరిరక్షణ చేపట్టాలంటూ నినాదాలు చేస్తూ పాదయాత్ర చేపట్టారు. తాటి పర్తి జీవన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అల్లిపూర్ గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో పూజలు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యానికి పునాది వేశారు. కుల మతాలకు అతీతంగా పోరాటం చేయడం తో అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గాంధీజీ, అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని జీవన్ రెడ్డి అన్నారు. బీజేపీ కులం, మతం పేరిట ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకుంటున్నారు.బీజేపీ చాప కింద నీరులా రాజ్యాంగాన్ని నీరుగార్చుతున్నారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబం మాత్రమే.ప్రతి ఒక్కరు దేశం పై అవగాహన పెంపొందించుకోవాలి.అహింస యుతంగా దేశ స్వాతంత్ర్యం సాధించిన గాంధీజీ స్ఫూర్తిదాయకం.ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని రక్షించేందుకు కృషిచేయాలి.అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వ్యక్తి కాదు.అన్ని వర్గాల ప్రజల ఆరాధ్య దైవం.అంబేద్కర్ రాజ్యంగంలో పొందుపర్చిన నిబంధనలతోనే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పొందుతున్న హక్కులు, రిజర్వేషన్లు పొందుతున్నారు. అంబేద్కర్ జీవన విధానం అవగాహన పెంపొందించుకోవాలి. భారత రాజ్యాంగం రక్షించేందుకు రాహుల్ గాంధీ పంచ్ న్యాయ్ లో పార్టీ ఫిరాయింపులు నిరోధించాలి అన్న నిబంధన రాష్ట్రంలో కూడా అమలు చేసేలా కృషి చేయాలి.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.రాష్ట్రంలోనీ అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది.ప్రతి అర్హుడైన నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందించేందుకు జీవన్ రెడ్డి కృషి చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మనోధైర్యం కోల్పోవద్దు.కష్ట సుఖాల్లో అండగా నిలిచే జీవన్ రెడ్డి వెంట ఉంటామని ముక్తా కంఠం తో నిందించారు. జీవన్ రెడ్డియే మా బలం.బలగం.మా గుండె ధైర్యం. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తాం అని నాయకులు, కార్యకర్తలు నినదించారు.అల్లిపూర్ అభివృద్ధికి జీవన్ రెడ్డి ఎనలేని కృషి చేశారు.ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని మొదటిసారిగా రాయికల్ లో ప్రతిపాదించిన ఘనత జీవన్ రెడ్డిదే.ప్రజల మధ్య ఉండే ప్రజల మనిషి.ఏ సమస్య ఉన్న నేనున్నాను అంటూ భరోసా ఇస్తున్నారని అన్నారు.జీవన్ రెడ్డి నాలుగు దశాబ్దాలుగా జగిత్యాల జిల్లా ప్రజలు తన కుటుంబంగా ప్రజల సేవ చేస్తున్నారు.ఆపదలో ఉన్న వారికి నేనున్నాను అని భరోసా ఇస్తున్న ప్రజా నాయకుడు జీవన్ రెడ్డి.కండువా వేసుకునేందుకు భయపడే వారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదని నినదించారు.రాహుల్ గాంధీ భారత జోడో యాత్ర చేపట్టి దేశ వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి,ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతున్నదని, రాజ్యాంగ రక్షణ కోసం రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారు.స్థానిక సంస్థల్లో నిజమైన కార్యకర్తలకు న్యాయం జరగకపోతే సహించేది లేదు.కాంగ్రెస్ అంటే జీవన్ రెడ్డి.జగిత్యాల అంటే జీవన్ రెడ్డి అనేలా అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో నిలిచారు.పదేళ్ల నుండి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్నారు. తెలంగాణ బిల్లు సభలో ప్రవేశ పెడితే కేసీఆర్ సభలో లేరు.త్యాగాలు ఒకరివి భోగాలు ఒకరివి అయ్యాయి..సిద్ధాంతం బతకాలి అంటే..జీవన్ రెడ్డి నాయకత్వంలో పని చేయాలి..అన్ని వర్గాల ప్రజలకు జీవన్ రెడ్డి నాయకుడు.జెండాలు మోసిన వారికే పార్టీ న్యాయం చేస్తుంది.. జీవన్ రెడ్డి జాతీయ స్థాయి నాయకులు.రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలి.. రూపాయి నీ ప్రపంచానికి పరిచయం చేసింది జగిత్యాల జిల్లా.జగిత్యాలలో దోపిడికి వ్యతిరేకంగా జైత్ర యాత్ర జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం బీసీ కుల గణన చేపట్టింది. బీసీ ల హక్కుల సాధన కోసం మొదటగా జీవన్ రెడ్డి అండగా నిలిచారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్ళాలని తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో గోపి రాజిరెడ్డి, గోపు మాధవి, గంగారెడ్డి, తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, ధర రమేష్ బాబు, మాసర్తి రమేష్, తలారి రాజేష్, వెంకట రెడ్డి, మ్యకల రమేష్, కొయ్యడ మహిపాల్, దూలురి సాయి, తంగళ్ల రమేష్, బండ శంకర్, జున్ను రాజేందర్, భేతీ పూర్ణచందర్ రెడ్డి, గొంటి మొగిలి,రాధకిషన్, బీరం రాజేష్, గుండా మధు, నల్ల స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పూర్తి పరిష్కారమే

# లక్ష్యంగా భూ భారతి చట్టం

**పెండింగ్ లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం**

**భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ ఏప్రిల్ 17**

భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు.భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి... ఎన్ని రోజులలో పరిష్కరించాలి.... అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు.భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి, తహసీల్దార్లు, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.